www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 జూన్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



చెత్త సేకరణకు సహకరించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రతిఒక్కరూ సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే భారీ జరిమానాలు విధిస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంట లే అవుట్‌లోని వివిధ ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తున్న ఫ్లోర్ పాయింట్లను గుర్తించిన కమిషనర్, బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం స్థానిక బోడిగాడి తోట డంపింగ్ యార్డును కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, శానిటరీ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపి బ్రిజ్ భూషణ్ సభ్యత్వం రద్దు చేయాల్సిందే..!

- ◆ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్
- ◆ రెజ్లర్లకు మద్దతుగా 'వ్య.కా.స' నిరసన
- ◆సిఐటియు ఆధ్వర్యంలో సంతాకాల సేకరణ
- ◆ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఆవాజ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ ఛైర్మన్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందేనని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ డిమాండ్ చేశారు. బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెజ్లరర్లకు మద్దతుగా చిల్డ్రన్స్ పార్కు వద్ద ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యకాస రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శు రాణి, వి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ

భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం మహిళా రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా స్థానిక ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో క్రీడాకారులతో కలిసి నిరసన, సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మహిళా రెజ్లర్లు ఢిల్లీల్లో గడిచిన నెల రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రెండేళ్ల నుంచి వారిపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, బిజెపి బ్రిజ్‌భూషణ్ మహిళా రెజ్లరర్ల నుంచి లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. వేధింపులను భరించకలేక తమకు న్యాయం చేయాలని జంతర్ మంతర్ వద్ద రెజర్లు ఆందోళనకు దిగితే పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం వారిపై లాఠీ ఛార్జీ చేయడం దారుణ మన్నారు. ఇప్పటికైన బిజెపి ఎంపి బ్రిజ్‌బూషణ్‌ను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో తాము చేపట్టిన ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఒక బాధ్యత కలిగిన హోదాల ఉన్న బ్రిజ్ బూషణ్ మహిళా రెజ్లర్లపె వేధింపులకు పాల్పడటం దారుణమన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే బ్రి జ్ భూషణ్ పై చర్యలు తీసుకుని మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.కె. రెహనా బెగం, డి అన్నపూర్ణమ్మ, కొండా ప్రసాద్, కె పెంచల నరసయ్య, జి.నాగేశ్వరరావు, ఎశ్రీనివాసులు, బలరాం పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న సిఐటియు నాయకులు

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

మహిళ రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన డబ్ల్యూ ఎఫ్ ఐ ఛైర్మన్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానంలో డివైఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్, ఎస్ఎఫ్ఐ సంయుక్తంగా మహిళా రెజర్లు కు న్యాయం చేయాలని, బిజెపి ఎంపి బ్రిడ్జ్ భూషణ్ వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నిరసన ర్యాలీ నిర్వహించారు. వాకర్స్‌కు కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, నగర కార్యదర్శి నరసింహ ఐద్వా నగర కార్యదర్శి కె..పద్మ మాట్లాడారు. రెజ్లర్లను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అంతర్జాతీయ రెజ్లింగ్ క్రీడా పోటీల్లో సత్తాచాటి పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురిచేసిన వాళ్లని శిక్షించాలని ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర శాంతియుతంగా నిరసన దీక్ష చేస్తుంటే పోలీసులు భగ్నం చేయడం దుర్మార్గమ న్నారు. ఈ దాడికి పాల్పడిన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎంపి, ఎంఎల్ఎలు సభల్లో భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేస్తున్నారే తప్ప అటువంటి భారత మాతకు రక్షణ కల్పించడంలో విఫలమ య్యారని ఎద్దేవా చేశారు. డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఐద్వా అవాజ్ నాయకులు శేఖర్ ,జగదీష్, ఫయాజ్ ,మహ మ్మద్, మల్లేశ్వరి ,రాజేశ్వరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు జమ

ప్రజాశక్తి - నెల్లూరు

రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అతి కీలకమైన పథకం రైతు భరోసా అని, ప్రతి ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ ఖర్చులకు పెట్టుబడి సాయంగా రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రైతు భరోసా- పిఎం కిసాన్ నగదు అందజేస్తుందని కలెక్టర్ ఎం.హరినారాయణ్ పేర్కొన్నారు. గురువారం వైఎస్ఆర్ రైతు భరోసా ఐదో విడత నిధులు, ఇన్పుట్ సబ్సిడీని కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి ముఖ్యమంత్రి లాంఛనంగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డులో గల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఎం హరి నారాయణన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎం.హరినారాయణ్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 2,14,636 మంది రైతులకు తొలివిడత రైతు భరోసా- పిఎం కిసాన్ నగదు రూ. 118 కోట్లు, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1579 రైతులకు ఇన్పుట్ సబ్సిడీ నగదు రూ. 1.85 కోట్లు నేరుగా రైతుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ప్రకతి వైపరీత్యాల వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఇన్పుట్ సబ్సిడీ కింద నష్టపరిహారం జమ చేస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. తొలుత వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రాంగణంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాలు, వైయస్సార్ యంత్ర సేవ, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు జిల్లాలో రైతులకు సంబంధించిన రైతు భరోసా నమూనా చెక్కులను రైతులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిడి శివన్నారాయణ, ఏడీలు అనిత, నర్సోజి రావు ఉన్నారు.

చెక్కు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యత

ప్రజాశక్తి-నెల్లూరు

ఆధునిక యుగంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్ర, సెట్నల్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నుంచి వేదయపాలెం కూడలి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో యువత, యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా సెట్నల్ సీఈఓ పుల్లయ్య, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ యతిరాజు పాల్గొన్నారు.

దగ్ధమవుతున్న వాములు

గడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అర్ధరాత్రి వేళ భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం లో సుమారు రూ. 25 లక్షల విలువ కలిగిన గడ్డి వాములు దగ్ధమయ్యాయి. మండలంలోని కోవెరపాలెం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. అదే గ్రామానికి చెందిన గంగపట్నం సాయి, కుడుముల వీరాస్వామిల కు చెందిన దాదాపు 25 లక్షల ఖరీదు చేసే వరి గడ్డి చుట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులు గడ్డి చుట్టలు అమ్ముకొని జీవనం సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో గడ్డి చుట్టలు పూర్తిగా దగ్ధం కావడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టడుతున్నారు.

'స్పందన' పున:ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు : కొన్ని సాంకేతిక కారణాల వల్ల తాత్కాలికంగా ఆపేసిన స్పందనను యథావిధిగా కొనసాగించాలలని కలెక్టర్ ఎం హరినారాయణన్ గురువారం ఆదేశాలు జారీ చేసినట్లు తహశీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. ఇకనుంచి ప్రతి సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు : ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జి.వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మలేరియా నివారణ మాసోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం నుంచి గుప్తా పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌ఒ, డిఎంఓలు మాట్లాడుతూ వారానికి రెండు సార్లు ఇంటి పరిసరాలను పరిశుభ్రపరుచుకుంటూ, విధిగా శుక్రవారాన్ని డ్రై డేగా పాటించాలన్నారు. డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ సునీత, డాక్టర్ ప్రమోద్ ఉన్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాజీ రెడ్డి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న త్యాగరాజు నెల్లూరు విఆర్‌ఒకి వెళ్లగా దుత్తలూరులో పనిచేస్తున్న బాజిరెడ్డి ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి -కందుకూరు : ప్రజాశక్తి కందుకూరు విలేకరి నాదెళ్ల కోటేశ్వరరావు, మల్లీశ్వరి దంపతుల కుమార్తె ఝాన్సీరాణి, అనిల్ కుమార్‌ల వివాహం బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, తిమ్మనపాలెంలో గురువారం జరిగింది.ఎంఎల్ఎ గొట్టిపాటి రవి కుమార్, కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు తదితరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సలాం, నాయ కులు కల్లూరి వెంకటేశ్వర్లు, మా బాషా, పలువురు వైసిపి నాయకుల తోపాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సీనియర్ నేత ముప్పరాజు కోటయ్య, ప్రజాశక్తి మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు, ప్రజాశక్తి బ్యూరో రిపోర్టర్ ఎస్‌వి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



నాసిరకంగా జగనన్న ఇళ్ల నిర్మాణం : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఇళ్ల నిర్మాణం నాశిరకంగా జరుగుతోందని, జిల్లాకు చెందిన పలువురు లబ్ధిదారుల నుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, అందుకు ఉదాహరణ అంబాపురం ప్రాంతంలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని అంబాపురం ప్రాంతంలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్లను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు రోజుల కిందట నగరంలో కురిసిన చిన్నపాటి గాలీ, వానకు ఆ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న 15 జగనన్న ఇళ్లు పడిపోయి ఉండటాన్ని గుర్తించామన్నారు. ఈ ఇళు పడిపోవడానికి గల కారణం నిర్మాణ సమయంలో నాశిరకమైన వస్తువులను వినియోగించడమే అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాశిరకంగా ఇళ్ల నిర్మాణం జరగకుండా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం లబ్ధి దారులకు కేటాయించే నగదు రూ.5 లక్షలు కేటాయించాలన్నారు. లబ్దిదారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పడిపోయిన ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి, నాశిరకంగా వస్తువులు వాడిన వారిపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్, జి.నాగేశ్వరరావు, ఎం.సుధాకర్,ఎస్‌కె రహీం, ఎం.ముత్యాలు, బి.బాబు, జి.మల్లికార్జున, మోహన్ ఉన్నారు.

జగనన్న ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

చిన్నారుల బరువు నమోదు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల జాబితాను స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిద్ధం చేయాలని చేయాలని ఇన్‌ఛార్జి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జి. వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో తన ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేది వరకు జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి బిడ్డ బరువు నమోదు చేయాలన్నారు. ఐసిడిఎస్ పిడి సౌజన్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువును నమోదు చేసి తక్కువ బరువు కలిగిన వారి వివరాలను అందజేయడంతోపాటు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వారిని రెఫరెల్ చేయాలన్నారు. అసిస్టెండ్ డ్రగ్ కంట్రోలర్ ఓ.వీరకుమార్‌రెడ్డి మాట్లాడారు. డాక్టర్ పిఎల్ దయార్, డాక్టర్ హరిశ్చంద్ర సతీష్, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ సునీల్, డాక్టర్. ఎం.వి.సురేష్ బాబు ఉన్నారు.

లింగనిర్ధారణ చేస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

స్కానింగ్ కేంద్రాల్లో లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యానేరమని, గర్భిణులు పరీక్షలు చేసే సమయంలో గర్భిణీలకు లింగనిర్ధారణ చేస్తున్నట్లు గుర్తించి తమకు సమాచారం అందజేస్తే ఆకస్మిక దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డివిజనల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.ఎల్ .దయాకర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో పిసి అండ్ పిఎన్‌డిటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఓ ఎం.మలోలా మాట్లాడుతూ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నగర డిఎస్‌పి శ్రీనివాసురెడ్డి మాట్లాడారు. డాక్టర్ బిజిత, డాక్టర్ మల్లికార్జున, పలువురు ఎన్‌జిఓలు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న పిఎల్ దయాకర్

భర్తపై ఫిర్యాదు

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని మోచర్ల గ్రామానికి చెందిన శిరీష అనే మహిళ తన భర్త మహేంద్ర బాబు పై గుడ్లూరు పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేసింది. మద్యానికి బానిసైన భర్త మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారించి తనకు న్యాయం చేయాలని కోరింది..

వలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం, నాగులవరం పంచాయతీ గ్రామానికి చెందిన వేలంగి చిన్న నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో నెల్లూరు మెడి కవర్ హాస్పిటల్ చికిత్స పొందుతోది. గురువారం జగనన్న పింఛన్ ను నాగులవరం వలంటీర్లుగా పనిచేస్తున్న గంధం లహరి, బత్తుల దీపికలు నెల్లూరుకి ఆస్పత్రికి వెళ్లి బాధితురాలకు పింఛన్ అందజేశారు. నాగులవరం వైసిపి సీనియర్ నాయకులు మాలకొండా రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ పథకాన్ని వాలంటరీల ద్వారా ప్రజలకు అందిస్తున్నారన్నారు. పింఛన్ల దార్లకు ఆరోగ్య సమస్యలు కలిగిన వారి వద్దకే వలంటీర్లు వెళ్లి సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

శ్రీకాంత్‌కు 'కుప్పం'లో అధికారిక హోదా

ప్రజాశక్తి -కందుకూరు : ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ తన లోకల్ ప్రోటోకాల్ కోసం కుప్పం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఈ మేరకు మే 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి రేవు ముత్యాల రాజు ఆదేశాలు వెలువరించారు. దీనికి సంబంధించిన లెటర్ గురువారం కంచర్ల శ్రీకాంత్‌కు అందింది. గత ఏప్రిల్ నెలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంచర్ల శ్రీకాంత్‌కు తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కంచర్ల శ్రీకాంత్‌కు లోకల్ ప్రోటోకాల్ రావడం వల్ల, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలు అన్నింటిలో పాల్గొనే అవకాశం పెరగడంతో పాటు, కుప్పం మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో సభ్యులుగా మున్సి పల్ సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కింది. కుప్పం ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.



చంద్రబాబుతో ఎంఎల్‌సి శ్రీకాంత్

వాటర్ ప్లాంట్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :నగర వ్యాప్తంగా మంచినీటిని సరఫరా చేస్తున్న సంగం మండలం, మహమ్మ దాపురం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరితో కలిసి గురువారం పరిశీలించారు. ఆనకట్టపై నిర్మించిన ఇండెక్ వెల్, కొండమీద నిర్మించిన 122 ఎమ్.ఎల్.డి సామర్థ్యం గల ట్రీట్మెంట్ ప్లాంట్, క్లియర్ వాటర్ సంప్, పంప్ హౌస్ తదితర నిర్మాణాలను, వివిధ విభాగాల పనితీరును కమిషనర్, అసిస్టెంట్ కలెక్టర్ కు వివరించారు. పబ్లిక్ హెల్త్ విభాగం ఈ.ఈ ఆలీ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబుకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : పొగాకు రైతుల సంక్షేమం కోసంకషి చేస్తున్న పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబుకు భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు అభి నందనలు తెలిపారు. గురువారం గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసి బొకెతో సత్కరించారు. భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి ఉన్నం సింహాద్రి, భారతీయ కిసాన్ సంఘ్ పొగాకు కన్వీనర్ ఉన్నం నవకష్ణ ఉన్నారు.

ఎస్ఐకు స్వాగతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అధికార బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ జంపాని కుమార్ కు సిబ్బంది ఘన స్వాగతం పలికింది. తోటపల్లిగూడూరు పోలీస్ స్టేషన్ లో అధికార బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన కొత్త ఎస్ఐ జంపాని కుమార్ కు గురువారం ఘన స్వాగతం లభించింది. హెడ్ కానిస్టేబుల్ (రైటర్) భాస్కర్, కానిస్టేబుల్స్ ఉమన్ పీసీ నాగమణి, హోమ్ గార్డులు గోపాల్, శ్రీనివాసులు, తదితరులు ఎస్ఐ కుమార్ కు బొకే అందించి స్వాగతం పలికారు.

సాగునీటి వృథాపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు

పంటలు సాగులోని సమయంలో నీరు వదిలేందుకు అధికారులు సవ లక్ష కారణాలు చెబుతారు. అదే పంటలు సాగు లేని సమయంలో చెరువులో చేపల పెంపకానికి ఇష్టానుసారంగా వదిలేస్తారు. మండలంలోని గండిపాలెంలోని పొన్ని పోయిన చెంచురామయ్య జలాశయంలో నీటి విడుదల పరిస్థితి ఇలా ఉంది. ఎడమ కాలువ ద్వారా మూడు, ఐదు, ఆరు, డిస్ట్రిబ్యూటర్ల నుంచి మూడు రోజులుగా సాగునీరును వదిలేస్తున్నారు. రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి విలువైన నీటి వృథాకు అడ్డుకట్టవేయాలని కోరుతున్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఏడో రోజు అమ్మవారిని ఊరేగించారు. పల్లిపాలెం వైసిపి నాయకులు సిగినం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో, పల్లిపాలెం గ్రామ ప్రజలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అమ్మవారి కార్యక్రమాలకు కార్యనిర్వహక్కులుగా కార్య నిర్వహణ అధికారి బండి శాంతయ్య, వైసిపి నాయకులు జనార్దన్ రెడ్డి, ఫణీంద్ర నాయుడు, ఫకీర్ భక్తులు వ్యవహరించారు.

వేసవి శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు :వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథా లయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మొత్తం 52 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత పుస్తక పఠనం చేపించిన తర్వాత పరుగు పందెం నిర్వహిం చారు. చిన్నారుల కు దాత పి సురేష్ పానియాలు అందించారు.

ఆలయ అభివృద్ధికి రూ.16లక్షలు విరాళం

ప్రజాశక్తి-కావలి: పట్టణం వడ్డిపాలెంలో వెలసి ఉన్న కనకదుర్గ భవాని ఆలయం అభివృద్ధి పనుల కోసం ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ గురువారంరూ.16లక్షలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆమె ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలు గతంలో పసుపులేటి సుధాకర్ విరాళం ఇస్తామని ప్రకటించి, ముందస్తుగా నాలుగు లక్షల రూపాయలు అందజేశారు..నేడు ఆలయాన్ని సందర్శించిన పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ 16 లక్షల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆమె వెంట ఆలయ కమిటీ అధ్యక్షులు పల్లపు మోహన్, గుంజి అహ్మద్, తన్నీరుప్రభాకర్, పల్లపుకళ్యాణ్, పల్లపు వెంకటేష్ స్థానికులు పాల్గొన్నారు.

పసుపులేటి సుగుణమ్మను సన్మానిస్తున్న దృశ్యం

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-కావలి: "డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ" ఆధ్వర్యంలో గురువారం కావలి సంకలవారి తోటలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో ఆరోగ్య అవగాహన సదస్సులు జరిగాయి. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటూ, రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని, క్రమం తప్పకుండా డాక్టర్ల దగ్గర వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ ఈవేసవిలో వడదెబ్బ తగల కుండా ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ,గర్భిణులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలో తిరగక పోవడం మంచిదని, అవసరమైతే గొడుగు, టోపీ లాంటివి ఉపయోగించాలని, మంచి నీటి బాటిల్ దగ్గర ఉంచుకోవాలని, నీరు పుష్కలంగా తాగాలని కోరారు. వీటితోపాటు మజ్జిగ, నిమ్మరసం, ఓ.ఆర్.ఎస్ ద్రావణం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. సామాజిక కార్యకర్త ఎం.మాల కొండారెడ్డి మాట్లాడుతూ లింగవివక్షత ఉండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్, ఫోలిక్ సిరప్‌లు, పౌష్టికాహారం పంపిణీచేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ సుప్రియ, అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మి, రుక్మిణి, పద్మావతి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కూనం తాతిరెడ్డి

వేరుశనగలో విత్తనశుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని రైతులు వేరుశనగ పంట సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకుంటే అధికదిగుబడితో పాటు మంచి లాభం పొందవచ్చని కృషివిజ్ఞాన కేంద్రం విషయ నిపుణులు డాక్టర్ కె కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.రైతులు మేలురకం విత్తనాలను ఎంపిక చేసుకొని విత్తన శుద్ధిపాటిస్తే పంటను పురుగులు, తెగుళ్ల భారీనుండి రక్షించుకొని మంచి దిగుబడితో పాటు, తక్కువ ఖర్చుతో అధికలాభం వస్తుందన్నారు.మొదలు కుళ్ళు, కాండం కుళ్ళు, ఆకుమచ్చ తెగులు,వేరుకుళ్ళు, తుప్పు తెగులు ఆశించే ప్రాంతాలలో కిలో విత్తనానికి1 గ్రాము,టె బ్యు కొనజోల్2శాతం డీఎస్ లేదా3గ్రా, మాంకోజె బ్ 75శాతం డబ్ల్యు పిలేదా మాంకోజెబ్ 50 శాతం డబ్ల్యు పి 3 గ్రాముల మందును కలిపి విత్తన శుద్ధిచేయాలన్నారు.కాండం కుళ్ళు వైరస్ తెగులు, మొవ్వ కుళ్ళు వైరస్ ఉన్నచో2.0మి. లీ ఇమిడా క్లోప్రిడ్ 600 ఎఫ్ ఎస్ ను,7.0మి. లీ విత్తనానికి పట్టించాలి. వేరు పురుగు ఆశించిన చోట 6.5మి. లీ క్లోరీ పైరి పాస్ తో విత్తన శుద్ధి చేయాలని సూచించారు.

కాకర్లకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: ఉచిత వైద్య సేవలు అందిస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌కు కొండ కింద గ్రామాల వృద్ధులు, మహిళలు అభినందనలు తెలిపారు. గురువారం మండల పరిధిలోని బిజ్జం పల్లి హైస్కూల్ ఆవరణలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత యువ నాయకులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా లోకేష్, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనతో ప్రారంభించిన సంజీవని ఆరోగ్య రథం కొండకింది ఏడు గ్రామాల ప్రజలకు వృద్ధులకు కంటి, రక్తం, బిపి, షుగర్ వైద్య పరీక్షలు వైద్యులు ల్యాబ్ టెక్నీషియన్ చేత నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, మహిళలు గ్రామస్థులు మాట్లాడుతూ జీవనాధారం కోసం కొడుకులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారని ఇళ్ల దగ్గర ఒంటరిగా ఉంటున్న తమకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడో ఉన్న కాకర్ల సురేష్ ఎవరు పట్టించుకోని వాహన సదుపాయాల లేని గ్రామాలకు వైద్య సేవలు అందించడం గర్వించదగ్గ విషయమని, ఆయన నిండు నూరేళ్ల వర్ధిల్లాలని, ఉన్నత స్థాయికు చేరాలని వారికి మా దీవెనలు ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. 120 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలను వైద్యులు పరీక్షించారని 71 మంది కంటిచూపు సమస్యలను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అన్న క్యాంటీన్ 560 మంది ఆకలి తీర్చి 52వ రోజు చలివేంద్రం తో 770 మంది దాహార్తి తీర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, కాకు వెంకటయ్య, ఈశ్వర శంకర్, బిరిగే రమణయ్య, చింతం రమణయ్య, కొండ రామిరెడ్డి, కొండ చెంచురెడ్డి, బిల్లుపాటి పెంచలయ్య, కొండ పెద్ద చెంచు రెడ్డి, రాజు, అధిక సంఖ్యలో వృద్ధులు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకర్ల సురేష్

అదనపు కట్నం కోసం వేధింపులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: అదనపు కట్నం కోసం భర్త ఆడపడుచులు వేధిస్తున్న ఘటనపై బుచ్చిరెడ్డిపాలెంకి చెందిన మునగపాటి ప్రమీల ఫిర్యాదు చేశారు. గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ వీర ప్రతాప్ సమాచారం మేరకు.. బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన ప్రమీలను కోవూరుకు చెందిన మునగపాటి వెంకట సతీష్ కుమార్‌తో 2021 సంవత్సరంలో వివాహం చేశారు. ఆ సమయంలో కట్నం కింద నగదు, బంగారు ఆభరణాలు సమర్పించినట్లు తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి భర్త వెంకట సతీష్ కుమార్‌తో పాటు ఆడపడు చులైన రమ్యశ్రీ, అపర్ణలు అదనపు కట్నం కోసం ప్రమీలను మానసికంగాను, శారీరకంగా హింసించే వారని తెలిపారు. ఐదు లక్షల కట్నం తెస్తేనే తిరిగి ఇంట్లోకి రావాలని వేధించే వారని ఫిర్యాదులు పేర్కొనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అంగన్‌వాడీలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు రూరల్ మండలం లోని నువ్వురుపాడు సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ పిల్లల ఎత్తు, బరువులను ఎంపిడిఒ సి. శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు అన్ని సచివాలయ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లలకు ఎత్తు, బరువులను పరిశీలించాలని, వారి వివరాలు యాప్ లో నమోదు చేసే విధంగా అంగన్‌వాడీ ఆయాలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా సంక్షేమ సహాయకులు, ఎఎన్ఎంలు, మహిళా పోలీసులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.వారికి ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్ లేని వారికి మంజూరు కోసం కృషి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సంక్షేమ సహాయకులు అబ్దుల్ రవూఫ్, ఎఎన్ఎం పద్మమ్మ, మహిళా పోలీసు గౌసియా, ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.

కొడవలూరు

కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారుల బరువు ఎత్తులను ప్రతినెలా 1నుంచి 10వ తేదీ వరకూ పరిశీలించడం జరుగుతుందని కావలి డిఎండిఒ కనకదుర్గ భవాని తెలిపారు. కొడవలూరులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె సందర్శించి చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెలా చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించడం ద్వారా పిల్లలలో ఎదుగుదలను గుర్తించవచ్చున్నారు. కేంద్రాలలోని పోషకాహారం సమర్థిగా అందితే పిల్లలలో ఎదుగుదల అనివార్యమన్నారు. పోషకాహారం సమర్థిగా అందుతుందా ప్రతినెలా పరిశీలనలో చిన్నారులలో ఎదుగుదల ఉండాలన్నారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించి ఉన్నారని తెలిపారు. ఆమె వెంట ఐసిడిఎస్ పిఒ వి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జి.రాధాకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ బాలకృష్ణ, ఎఎన్ఎం సుభాషిణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గిరిజన ఇళ్లపై పెత్తందార్ల కన్ను..!

ఇప్పటికే 15ఇళ్లు పెత్తందారుల చేతుల్లో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం వారికి కేటాయించిన ఇళ్లను నామమాత్రపు డబ్బులు ఆశ చూపి లక్షల రూపాయలు విలువచేసే వారి ఇళ్లు, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. సమీప గ్రామంలోని కొందరు భూస్వాములు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్రావు పల్లి గ్రామం గిరిజనులకు సమీపంలోని గిరిజనేతరులు నామమాత్రంగా డబ్బులు ఇచ్చి సుమారు 15 ఇళ్లు స్వాధీనం చేసుకున్నారు.1990లో అప్పటి ప్రభుత్వం ఆత్మకూరులోని వెంకట్రావు పల్లి గ్రామంలో గిరిజనులకు ప్రత్యేకంగా ఓ ప్రాంతాన్ని ఎంపిక చేసి 100 మందికి కాలనీ ఏర్పాటు చేశారు. ఆ తరువాత క్రమంలో మరో 60 గిరిజనులకు సంబంధించిన కుటుంబాలు ఆ ప్రాంతానికి వలస వెళ్లి పాకలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. సమీప ప్రాంతంలోని వెంకట్రావు పల్లి గ్రామానికి చెందిన భూస్వాములకు గిరిజన కుటుంబాల ఇళ్లపై కన్ను పడింది. ఎలాగైనా ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులను వెళ్లగొట్టి వారి ఇంటిని, స్థలాలను దక్కించుకోవాలన్న దురుద్దేశంతో వారికి ఒక్కో కుటుంబానికి 20 వేల రూపాయలు 30, వేలు ఇచ్చి అనంతరం చెల్లించిన సొమ్ము కింద వారి ఇళ్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా గిరిజనుల పేరుతో ఉన్న ఆస్తి హక్కు పత్రానికి సంబంధించిన పేర్లను తొలగించి గిరిజనేతరుల వారి పేర్లతో ఆత్మకూరు మున్సిపల్ అధికారులు ఆస్తి హక్కు పత్రాలను మార్చారు.

ఈ ప్రాంతానికి చెందిన గిరిజనులు అంతా చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటూ వెంకట్రావుపల్లి గ్రామంలోని గిరిజన కాలనీలో పూరిపాకల్లో జీవనం సాగిస్తున్న వారిని అన్యాయంగా వారి ఇళ్లను స్వాధీనం చేసుకోవడం పట్ల కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న ఇల్లు, స్థలం

కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య మాట్లాడుతూ వెంకట్రావుపల్లి

గిరిజనులకు సంబంధించి అప్పటి ప్రభుత్వం కాలనీ ఏర్పాటు చేసి గిరిజనులకు అందజేశామన్నారు. స్థానికంగా ఉన్న కొంత మంది పెత్తందారులు గిరిజనులను భయాందోళన గురిచేసి వారి ఇళ్లను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. గిరిజనుల చట్ట ప్రకారం అన్యాయమని వారి పేరుతో ఉన్న ఆస్తి హక్కు పన్ను పత్రాలను కూడా అధికారులు మార్పు చేశారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై గిరిజన 371 యాక్ట్ ప్రకారం గిరిజన ప్రాంతంలో వేరేవాళ్లు చొరబడి ఇలా చేయడం చాలా అన్యాయమన్నారు. పన్నులు కూడా వారి పేర్లు మీద మార్చుకున్నట్లు తెలుస్తుంది. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని మరో డిమాండ్ చేశారు. లేని పక్షంలో కెవిపిఎస్ తరఫున ఆందోళన చేపడతా మన్నారు. కార్యక్రమంలో గొర్రెపర్తి పెంచలయ్య, పి. వెంకటయ్య, ఎల్ కె ప్రసాద్ తదితరులున్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-అనంతసాగరం

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచడమే సిఎం ధ్యేయమని ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేవూరు సచివాలయం పరిధిలోని ఇస్కపల్లి, శంకరనగరం గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేసిన సంక్షేమ పథకాలను వారికి వివరించి కరపత్రాలను అందజేశారు.సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలిపాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు తాను అందజేసే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయా లేదా అని కనుక్కోవడమే కాక సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించే బాధ్యత కూడా తమపై ఉంచారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019లో అధికారం చేపట్టాక వరుసగా ఐదో ఏడాది కూడా రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో జమ చేశారని వివరించారు.

ఈ పథకం ప్రవేశపెట్టే సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, వారి అనుబంధ ఛానళ్లు ప్రతి సంవత్సరం అక్కస్సు వెళ్లగక్కుతూనే ఉన్నారన్నారు. వారి పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ఇంత కంటే ఎక్కువగా రైతులకు నగదు సహాయం చేస్తామంటూ ప్రకటిస్తున్నారన్నారు.2014 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన రైతు రుణమాఫీ ఏ మేరకు అమలు చేశారో రాష్ట్రమంతా తెలుసునని, ప్రస్తుతం ప్రజలు వారు ప్రకటించిన మేనిఫెస్టోలో ప్రకటన చూసి నమ్మే స్థితిలో లేరన్నారు.దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశంలో సంక్షేమ పథకాలకు రూ.9 లక్షల కోట్లు అందజేశానని ప్రకటించారని.మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా రూ.2.15లక్షల కోట్లు, పరోక్షంగా రూ.90వేల కోట్లు అందజేశారని, దేశమంతామన ముఖ్యమంత్రి పాలన వైపు చూస్తున్నారన్నారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా 3648 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలన్నింటిని తెలుసుకుని నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆర్థికంగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నారన్నారు. మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు సైతం మెచ్చేలా, దేశమంతా తిరిగి చూసేలా సంక్షేమ పాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలంతా మరోమారు ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి

డిజిటల్ బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి కొడవలూరు

మండలంలోని నార్త్ రాజుపాలెం హైస్కూల్ ప్లస్ (బాలికలు)లో దాత సహకారంతో మరో డిజిటల్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. నార్త్ రాజుపాలెం హైస్కూల్ ప్లస్ లోని వసతులపై ముద్రించిన ప్రచార కరపత్రాలను ఆ పాఠశాల ప్రాంగణంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ఇక్కడ బాలికల కోసం ప్రభుత్వం ఫస్టియర్ ఇంటర్ ప్రారంభించగా విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలన్న లక్ష్యంతో తాను సొంత నిధులతో డిజిటల్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈఏడాది నుంచి ఇక్కడ హై స్కూల్ ప్లస్ లో ఇంటర్ సెకండ్ ఇంటర్ అందుబాటులోకి వచ్చినందున వారికి కూడా డిజిటల్ బోర్డ్ సదుపాయం కల్పించాలని నిర్ణయించామన్నారు. ఇందుకు దాత సహకారం తెసుకోవాలని నిర్ణయించుకొని గండవరం సమీపంలోని ఆల్ఫా మెరైన్ రొయ్యల పరిశ్రమ యజమాని సుధాకర్ యాదవ్‌ను కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి డిజిటల్ బోర్డు తో పాటు ఆ గదికి అవసరమైన ఏసి తదితర వసతులన్నీ కల్పిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సర్కార్ కళాశాలలో మెరుగైన వసతులతో కూడిన మెరుగైన బోధన అందించాలన్న లక్ష్యంతోనే తాము డిజిటల్ బోర్డు లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిజిటల్ బోర్డు ఆ గదిలోనే వసతులకు రూ.6 లక్షల దాకా వ్యయమయ్యే అవకాశమున్నా అందుకు సుధాకర్ యాదవ్ మంచి మనసుతో ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ఈ కళాశాలలో మంచి బోధన అందుతున్నందునే ఫస్టియర్ ఇంటర్లో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించ డంతోపాటు మంచి మార్కులు సాధించగలిగారని చెప్పారు బాలికల కోసం మెరుగైన వసతులతో ప్రభుత్వం ఇక్కడ ఇంటర్మీడియట్ సదుపాయం కల్పించినందున మండలంలోని వారితో పాటు సమీప మండలాల వారు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం, ఎంఇఒ జి.వసంత కుమారి, హెచ్ఎం డి ఓబులేసు, సుధాకర్ యాదవ్, మస్తాన్ నాయుడు, వైసిపి నాయకులు కొండ శ్రీనివాసులు రెడ్డి, ఎండి కరిముల్లా, బొచ్చు శ్రీనివాసులు, అధ్యాపక బందం పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అవినీతి, అక్రమాలపై ప్రజాఛార్జ్ షీట్ దాఖలు

ప్రజాశక్తి-కావలి.: వైసిపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అవినీతి, అక్రమాలపై ప్రచాఛార్జ్ షీట్ దాఖలు చేశామని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ తెలిపారు. బి.జె.పి.కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం అధ్యక్షతన గురువారం పట్టణంలోని ఐదులాంతర్లు సెంటర్ నుంచి ఆర్‌డిఒకార్యాల యం వరకు" వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలపై ప్రజా ఛార్జిషీట్" ర్యాలీ కార్యక్రమం జరిగింది. తదనంతరం కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రజా చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి కావలి పట్టణఅధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి పట్టణ పరిధిలో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రజా ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగుసంవత్సరాల్లో కావలి ఎమ్మెల్యే అవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారన్నారు. మట్టి, గ్రావెల్, ఇసుక, భూమాఫియా,ఇలా అన్ని రూపాలలో అవినీతి రాజ్యాన్ని కావలినియోజక వర్గంలో నెలకొల్పారన్నారు. ఎమ్మెల్యే అవినీతి, పేదలపై దాడులను పోరాటం ద్వారా ఎదుర్కొంటామని తెలిపారు.

ఆదరణ కేంద్రానికి మంచం వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ముంగమూరు క్రాస్ రోడ్ జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం లో అనాథలకు గురువారం జలదంకి వాస్తవ్యులు ఎక్స్ సర్వీసుమెన్ డి వెంకటేశ్వర్లు వైరు మంచం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా డి వి రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన రోజు అనాథలకు సహాయపడటం తనకు ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ పుట్టినరోజు అనాథలతో కలిసి చేసుకోవడం వారి మంచి మనసుకు నిదర్శనం అని వారికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్రం నిర్వాహకురాలు కట్టిపల్లి భవాని, డి.వెంకటేశ్వర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్రంలో రైతు సంక్షేమంగా ఉంటే ఆ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదవ సారి రైతు భరోసా నగదు రైతుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయడం హర్షించదగ్గ విషయమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత వ్యవసాయ విద్యుత్‌తో పాటు రుణమాఫీ కల్పించాలని అంతకు మించి రైతు పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతిగా రైతుల గుండెల్లో నిలిచి పోయారన్నారు. 2019లో అధికారం చేపట్టాక రైతన్నలకు సాగు ఖర్చుల కింద ఏటా విడతల వారీగా రూ.13,500 రైతు భరోసా అందిస్తూ వారిని ఆదుకుంటున్నామన్నారు.


మాట్లాడుతున్న ఆత్మకూరు ఎంఎల్ఎ

అకాల వర్షాలకు నష్టపరిహారం

రెండు నెలల వ్యవధిలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు రూ.29 లక్షలు నష్ట పరిహారం బాధ్యత రైతులకు అందించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఎఎస్ పేట మండలంలో 22 మంది రైతులకు 183.65 ట్విట్టర్లో పంట నష్టం కింద రూ.26.94 లక్షలు ఆత్మకూరు మండలంలో 30 మంది రైతులకు 13.76 హెక్టార్లలో పంట నష్టం జరగడంతో పరిహారం కింద రూ.2.06 లక్షల నగదును అందజేయనున్నట్లు తెలిపారు ఏ సీజన్లోనైనా పంట నష్టం జరిగితే ఆ వ్యవసాయ సీజన్ ముగిసేలోపే రైతుల ఖాతాల్లో పారదర్శకంగా నష్ట పరిహారం మంజూరు చేస్తోందని వివరించారు. వ్యవసాయం దండగ అన్న వారు ఆశ్చర్యపోయేలా ప్రస్తుతం వ్యవసాయ పండుగలా రైతులు చేసుకుంటున్నారని, నీరు పుష్కలంగా ఉండటంతో రెండో కారు సాగుకు రైతులు ఉత్సాహంగా నార్లు పోసుకోవడంతో పాటు వ్యవసాయ పనులు ముమ్మరంగా చేస్తున్నారన్నారు. ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి

మాజీ సర్పంచ్‌కు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కొండ బిట్రగుంట గ్రామం మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు పోడమేకల మాల్యాద్రి ఇటీవల అనారోగ్యం కారణంగా ఇంటికి పరిమితం అయ్యారు. వారిని వారి కుటుంబ సభ్యులను గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాల్యాద్రి త్వరగా కోలుకొని పార్టీకి సేవలందించాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. పార్టీలో కష్టపడి పని చేసే వాళ్లకు పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయన్నారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు బోగోలు మండల కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు, కావలి ఎఎంసి చైర్మన్ సన్నీ పోయిన ప్రసాద్, జెనిజెర్ల మహేంద్ర యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, సీనియర్ నాయకులు కర్తం సురేందర్ రెడ్డి, రావి శీనయ్య, ఒట్టూరు మాలాద్రి,తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డిఎం కార్యక్రమం

ప్రజాశక్తి-కావలి: డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మంది పాల్గొన్నారు. ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు వారి సమస్యలు, సూచనలు విని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎక్కువగా నూతన రూట్లలో బస్సు సౌకర్యంకు వినతులు వచ్చాయి. బిట్రగుంట నుంచి నెల్లూరుకు, కరేడు నుంచి నెల్లూరు, కావలి నుంచి నందిపాడు మీదుగా కడపకు, గుండెమ డుగుల నుండి బద్వేలు, కావలి నుండి వింజ మూరు, చాకలికొండ మీదుగా పామూరు కు కొత్తగా బస్సు సౌకర్యం కల్పించాలని వచ్చిన విజ్ఞప్తులకు, పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డిఎం శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కప్పరాళ్ళతిప్ప వద్ద నాన్ స్టాప్ బస్సుకు స్టాపింగ్ ఇవ్వాలని వచ్చిన వినతికి, ఇప్పటికే 12 బస్సులకు తిప్ప స్టేజిలో స్థాపింగ్ ఇచ్చినందున, నాన్ స్టాప్ బస్సులకు స్టాపింగ్ ఇవ్వలేమని తెలిపారు. కొండ బిట్ర గుంటకు ప్రతీ శనివారం బస్సు నడపాలని భక్తులు కోరగా, గత అనుభవం ప్రకారం, ఆదాయం చాలా తక్కువ వచ్చిందని, భక్తుల ఆదరణ ఉంటే బస్సును నడిపేందుకు సిద్ధమని తెలిపారు.


మాట్లాడుతున్న డిపో మేనేజర్

మేకపాటి కుటుంబంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి: నియోజకవర్గ అభివృద్ధి మేకపాటి కుటుంబంతోనే సాధ్యమని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డిని ముఖ్యమంత్రి నియ మించడం ఎంతో సంతోషదాయకమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి మరింతగా చెందాలంటే అది మేకపాటి కుటుంబంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో విద్యా వైద్యం రోడ్డు రవాణా అభివృద్ధి కనపడుతుందంటే ఒక మేకపాటి రాజమోహన్ రెడ్డి కుటుంబం చేసిన అభివృద్ధి కనపడుతుందని అన్నారు. రాజమోహన్ రెడ్డి చేసిన సేవలు మెరుగైనవని అది గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన సోదరుడైన రాజగోపాల్ రెడ్డి ని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

కావలి మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రజాశక్తి-కావలి: నెల్లూరు జిల్లా కావలిపురపాలక సంఘం కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న బి.శివారెడ్డిని మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిలో ఆడిట్ ఆఫీస్‌లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఇ.కిరణ్‌ను ఏడాది డిప్యూటేషన్ పై కావలి మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు.

సచివాలయంలో ఆర్‌డిఒ తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, విశ్వనాథరావుపేట సచివాల యం బిట్ వన్ ను గురువారం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. విశ్వనాథరావుపేట సచివాలయాల్లో పెండింగ్‌లోని సమస్యలను త్వరితగతిన పూర్తయ్యాలే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్లను వేగవంతంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులకు సూచించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల, వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట వైస్ ప్రెసిడెంట్ పెండ్లి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ బొంత సుదీర్ బాబు ,పంచాయతీ కార్యదర్శి మహ బూబ్ బాషా ,వీఆర్వో, టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: కలెక్టర్ ఆదేశాల మేరకు బోగోలు మండలంలోని ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ శ్రీదేవి అధికారులకు సూచిం చారు. ఐదో తేదీన సోమవారం నుంచి ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1. 30 నిమిషాల వరకు స్పందన కార్యక్రమంలో వచ్చి సమస్యలపై మండలంలోని అధికారులు సమస్యలపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వృథాగా తాగునీరు

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక మెయిన్ రోడ్ లో పైపులైన్ల లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా వ్యర్థమవుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. నాలుగు రోజుల నుంచి రోడ్డుపై నీరు ప్రవహిస్తుందని వాహనాల రాకపోకల సమయంలో బురద నీరు పాదచారులపై పడుతుందని విచారం వ్యక్తపరుస్తున్నారు. సిమెంటు రోడ్డు మధ్యలో పైప్ లైన్లు ఉన్న కారణంగా రెండు రోజుల కోపారి పైపులైన్లు దెబ్బ తినడంతో మరమ్మతులు చేసే క్రమంలో తాగు నీరు అందక ఇతర గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నగర పంచాయతీ పరిధిలో నూతన పైపులైన్లు ఏర్పాటు చేసి శాశ్వత మార్గం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఓట్లను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-అల్లూరు: నార్త్ మోపూరు గ్రామంలో డబుల్ ఎంట్రీతో ఉన్న సుమారు 230 ఓట్లను వెంటనే తొలగించాలని గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు నిరంజన్ రెడ్డి తహశీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించి డబుల్ ఎంట్రీ ఓట్లు అధికంగా ఉన్నాయని విన్నవించారు. ఓటు హక్కును రెండు దగ్గర్ల వినియోగించుకుని వెళుతున్నారని ఆయన దష్టికి తీసుకువచ్చారు. గతంలో పలు పర్యాయాలు ఈ సమస్యను అధికారుల దష్టికి తీసుకు వచ్చినా ప్రయోజనం లేదన్నారు. సమస్యను వెంటనే పరిష్కరిం చాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెండ్లి చేసుకున్న వారు అలాగే ఇతర గ్రామాల్లో స్థిరపడ్డ కొందరికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని తెలియజేశారు. సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక గ్రంథాలయంలో గతనెల8 నుంచి ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలు జూన్ 11వరకు కొనసాగు తాయని గ్రంథాల యాధికారి నారాయణ రావు తెలియజేశారు.గురువారం శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులు ప్రయోగాలు, మ్యూజికల్ చైర్స్, అంత్యాక్షరీ, దాగుడు మూతలు, ఆటలతో ఉత్సాహంగా గడిపారు. గ్రంథ బాండాగారి వేదగణితంలో సులభంగా కూడికలు, తీసివేతలు, పొడుపు కథలపై అవగాహన కల్పించారు.

వైభవంగా లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని ఉప్పలపాడులో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన కళ్యాణోత్సవంలో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన శాసనసభ్యులకు ఆలయ ధర్మకర్తలు, పూజారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

స్పందనలో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-అల్లూరు: స్పందనలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు చేపడతామని గురువారం తహశీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో 10:30 నుండి 1:30 వరకు అర్జీలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించు కోవాలని తెలియజేశారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదన

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలో ముందుగా కదిరినేనిపల్లి గ్రామానికి చెందిన షేక్ షఫివుల్లా కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించారు. చిన్నమాచనూరు సర్పంచ్ కటకం నరసింహారావు తమ్ముడి వివాహం ఇటీవల జరగడంతో వధూవరులు లక్ష్మణ్, నాగదుర్గలను ఆశీర్వది ంచారు. అనంతరం చిన్నమాచనూరు పంచాయతీ వైసిపి సీనియర్ నాయకులు ఆకుల నరసింహారెడ్డి మరదలు ఆకుల రమాదేవి ఇటీవల పిడుగుపాటుకు గురై మతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైసీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సర్పంచ్ నరసింహా రావు, నాయకులు గుంటుపల్లి రమేష్, ఒంగోలు శ్రీనివాసులు రెడ్డిలు ఉన్నారు.

సిఐ రామారావుకు సన్మానం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: సిఐ రామారావుని ఆత్మకూరు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు కొర్రపాటి మంజుల నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ సిఐ సేవలు గుర్తించా మన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

'దారపునేని', 'బైరెడ్డి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు: సుంకర వెంకటాద్రి సుజనా దంపతుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి శ్రీ సాయినాధుని ఆలయంలో గురువారం కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపునేని చంద్రశేఖర్, పామూరు మాజీ సొసైటీ అధ్యక్షులు బైరెడ్డి జయరాం రెడ్డి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికే గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఆయన వెంట పోకా నాయుడు, జాజం హరికష్ణ తదితరులున్నారు.

ఉపాధి మేట్లను నియమించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: బండ గాని పల్లి పంచాయతీలో గ్రామ ప్రజలకు ఉపాధి పనులు కల్పించుటకు మేట్లను నియమించి పనులు కల్పించాలని ఏపీ రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం బిజ్జం పల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో ఆయన నిరసన తెలిపి ఉపాధి హామీ మెట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో ఉపాధి పనులు కల్పించడంలో ఉపాధి హామీ సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో కూలీలు పనులు చేస్తూ సరైన గిట్టుబాటు రోజువారి కూలీ అందక కూలీలు తీవ్ర ఆవేదన గురవుతున్నారన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి పంచా యతీలోని గ్రామాల వారిగా ఉపాధి కూలీలకు మేట్లను నిర్మించి పనులు కల్పించి కూలీలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, కూలీలు, పాల్గొన్నారు.